



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ శుక్రవారం 30 -05-2025 సంపుటి : 01 సంచిక :171 ఎడిటర్ ; పెనుగొండ సతీష్ పేజీలు ; 08 వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla

# ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు



**కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం**

## కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
## బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
## తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్

**హైదరాబాద్,మే29(ఆకాంక్ష):** కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను

## పధాని వ్యాఖ్యలపై మమతా బెనర్జీ ఫైర్

**టీవీ చర్చకు సిద్ధమేనా అంటూ సవాల్**
**బెంగాల్‌పై కోసాధింపు చర్యలు తగవని హితవు**



**కోల్‌కతా,మే29(ఆకాంక్ష):** ప్రధాని మోడీ–పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. గురువారం ప్రధాని మోడీ పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వమే లక్ష్యంగా మోడీ విమర్శలు గుప్పించారు. మమతను ఉద్దేశించి 'నిర్మత' అనే మాటను ఉపయోగించారు. హిందీలో క్రూరత్వం అని అర్థం వచ్చే విధంగా 'నిర్మత' అనే మాటను ప్రధాని మోడీ ఉపయోగించారు. మమత శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని.. పౌరుల భద్రతను విస్మరించిందని ఆరోపించారు. గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ముర్షిదాబాద్, హల్దాలో హింస చెలరేగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లను దృష్టిలో పెట్టుకుని మోడీ విమర్శలు గుప్పించారు. మోడీ విమర్శలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. 'ఆపరేషన్ సిందూర్' మాదిరిగా 'ఆపరేషన్ బెంగాల్' చేస్తామని మోడీ వ్యాఖ్యానించడంపై ధ్వజమెత్తింది. ఈ వ్యాఖ్య బెంగాల్ ప్రజలను అవమానించడమేనన్నారు. ప్రతిపక్షం కేంద్రానికి మద్దతుగా విదేశాల్లో

మిగతాది 2 లో...

## అధికారం కోసం రాజకీయ డ్రామాలు

- ఎందరో ఉద్యమకారులను మింగిన బిఆర్ఎస్
- అధికారం కోసం ఏమైనా చేసే కెసిఆర్ కుటుంబం
- ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత
- కెసిఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం



**హైదరాబాద్,మే29(ఆకాంక్ష):** బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మిగతాది 2 లో...

## ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

**తొలి బడి అమ్మ ఒడి .. మలి బడి అంగన్‌వాడీ**
**సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క**



**భద్రాద్రి కొత్తగూడెం,మే29(ఆకాంక్ష):** తొలి బడి అమ్మ ఒడి అయితే... .. మలి బడి అంగన్‌వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు,సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డు వద్ద 6.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు– చేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు– ఆహారం

మిగతాది 2 లో...

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం



**న్యూఢిల్లీ,మే29(ఆకాంక్ష):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది.

మిగతాది 2 లో...

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

**పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు**

- బిఆర్ఎస్ విలీనంపై తనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**హైదరాబాద్,మే29(ఆకాంక్ష):** నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో

మిగతాది 2 లో...

## కడపలో కదం తొక్కిన పసుపు సైన్యం

**బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన జనం**



**కడప,మే29(ఆకాంక్ష):** కడపలో నిర్వహించిన మహానాడు బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. ఆశించిన మేర కన్నా అధిక సంఖ్యలో తరలిరావడతో కడప పరిసరాలు జనసంద్రంగా మారాయి. కడప పట్టణం పసుపు వర్ణంగా మారింది. తెలుగుదేశం జెండా వాహనాలతో రహదారులు కిటకిటలాడుతున్నాయి. మహానాడుకు సమీప గ్రామాల ప్రజలు ద్విచక్రవాహనాలు, కాలినడకన చేరుకున్నారు. అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సభా ప్రాంగణానికి మూడు కిలోమీటర్ల దూరంలోనే వాహనాలను నిలిపివేశారు. మహానాడు ప్రాంగణంలో 3 లక్షల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు– చేశారు. కార్యకర్తల కోసం కడప మార్గమధ్యంలో ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు– చేశారు. దారిపొడవునా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతో దాహార్తి తీరుస్తున్నారు. ఈ స్థాయిలో గతంలో ఎన్నడూ ప్రజలు తరలి రాలేదని అభిమానులు చెబుతున్నారు. ప్రజలు భారీగా రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటి సారిగా అభివర్ణిస్తున్నారు. దాదాపు 140 ఎకరాల సభా ప్రాంగణం మొత్తం ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఇసుకేస్తే రాలనంతగా పసుపు సైన్యం తరలివచ్చింది.

## వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం:రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది

- ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా
- ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు
- బెంగాల్ ర్యాలీలో మమతపై విరుకుపడ్డ మోడీ

మిగతాది 2 లో...

**కోల్‌కతా,మే29(ఆకాంక్ష):** ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ



# సామాజిక ఉద్యమంలా వన మహోత్సవాన్ని నిర్వహిద్దాం

## పచ్చని తోరణంలా తెలంగాణ వికసించాలి

## వేముల మహేందర్ గౌడ్ పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి(ఆకాంక్ష న్యూస్) :** జూన్ మొదటి వారం నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటి అటవీ విస్తీర్ణాన్ని పెంచేందు%ష్ట్ర%కు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పకడ్బందీ కార్యాచరణ రూపొందించారని, అందులో భాగంగానే గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై..సామాజిక ఉద్యమంలా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి..పచ్చని తోరణంలా తెలంగాణ వికసించేలా కృషి చేద్దామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొక్కలే మనిషికి జీవనాధారమని, అలాంటి మొక్కలను నాటి..రేపటి తరానికి భవిష్యత్తును అందించే క్రమంలో మంత్రి కొండా సురేఖ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. నేడు కాలుష్యం అధికమై ఓజోన్ పొర రంధ్రం పడడంతో తెలంగాణలో విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు ఒక యజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి..కాలుష్య నివారణకు కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు.

# బిఆర్ఎస్ ను బిజెపిలో కలపాలని చూస్తున్నారు: కవిత కీలక వ్యాఖ్యలు..



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ను బిజెపిలో కలపాలని చూస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ ను గంపగుత్తగా బిజెపికి అప్పగించాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె చెప్పారు. తాను జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తాను వ్యతిరేకించానని తెలిపారు. బిఆర్ఎస్ స్వతంత్రంగా ఉండాలనేదే తన అభిమతమన్నారు. 101 శాతం బిజెపిలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని.. తాను ఉంటే బిఆర్ఎస్ ను బిజెపిలో కలపడం కుదరదని.. కొంతమంది తనను కెసిఆర్ కు దూరం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎంపిగా పోటీ చేస్తే సొంత పార్టీ వారే తనను ఓడించారని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతున్న పార్టీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తమని కవిత స్పష్టం చేశారు.

# ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా?



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు."కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.


# వే బేస్ టెక్నాలజీ గ్లోబల్ వార్మింగ్ లో మాచ సత్య నారాయణకు గౌరవ డాక్టరేట్




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** వాతావరణ మార్పులో వే బేస్ టెక్నాలజీ గ్లోబల్ వార్మింగ్ సహజ మార్గం భూమి నుండి సన్ లైట్ ఆవిష్కరించి నందులకు గాను డాక్టర్ మాచ సత్య నారాయణను అమెరికన్ కౌన్సిల్ విశ్వవిద్యాలయం ఆతను చేస్తున్న సామాజిక సేవకు గాను గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లోని తన ఇంట్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా?

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆయన మండిపడ్డారు. విద్యార్థులే టాయిలెట్లు శుభ్రం చేసుకోవాలి.. వాళ్ల వంటలు వాళ్లే చేసుకోవాలన్న అలుగు వర్షిణి వ్యాఖ్యలను కూడా ఆర్ఎస్పీ తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి .. మీరే మంత్రిగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక ఐఏఎస్ అధికారి డా. అలుగు వర్షిణి.. దళిత విద్యార్థులు సంపన్న వర్గాల నుండి రాలేదు కావున హాస్టల్స్‌లో వారి టాయిలెట్స్ వాళ్లే శుభ్రం చేసుకోవాలి, వాళ్ల వంటలు వాళ్ళే చేసుకోవాలి, ఇందులో తప్పేముంది అని బహిరంగంగా హుకుం ఇచ్చారు. దీన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులను బయటకు గెంటేయండి అని చెబుతున్నారు. ఈ లాంటి 'మంచి' అలవాట్లు విద్యార్థులకు భవిష్యత్‌లో చాలా బాగా పనికొస్తాయని వారు గట్టిగా సమర్థించుకుంటున్నారు కూడా. పైగా దీన్ని రాజకీయం కూడా చేయొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు. మీ ఆదేశాలు లేకుండా ఏ అధికారి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోరు. తరతరాలుగా మా టాయిలెట్లు మేం కడుక్కుంటూనే ఈ నిచ్చెనమెట్ల సమాజం టాయిలెట్లు కూడా మేమే కడుగుతున్నాం. అయినా ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా? మీ పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అమలు చేయాలని మీ అధికారులకు చెప్పండి. అలాగే ముఖ్యమంత్రిగా, సంక్షేమ మంత్రిగా, సంపన్న వర్గాల ప్రతినిధిగా మీరు కూడా మీ టాయిలెట్ ఈ రోజు నుండే కడుక్కోండి, మీ మంత్రులతో, అధికారులతో కడిగించండి, గాంధీ భవన్‌లో మీ సహచరులతో కడిగించండి. ప్రతి రోజూ ఆ ఫోటోలను వీడియోలను తెలంగాణ ప్రజలతో షేర్ చేసుకోండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.రేవంత్ రెడ్డి గారి బంగళాకు ఈ రోజు నుండి పోవడం మానేయాలని హౌస్ కీపింగ్ సోదరులకు మనవి. ప్రతిరోజూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తూట్లుపొడుస్తున్నా, నిలదీయకుండా నిస్సిగ్గుగా అందులో బానిసలుగా కొనసాగుతున్న మా ఎస్సీ ఎస్టీ సోదరులు మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహకు ఈ పోస్టు అంకితం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. జై భీం.. జై తెలంగాణ.. అని ఆర్ఎస్పీ నినదించారు.

# చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!

## ఆధార్ తరహాలో యూనిక్ నంబర్ కేటాయింపు – 'డిజిటల్ అడ్రస్ సిస్టమ్' తేనున్న కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది.తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి



దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్ట వేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

# పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి

## జూన్ –5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య డిమాండ్లు విడుదల.



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** "విశ్వనగరం", "స్వచ్ఛ నగరం"గా ప్రకటించబడిన హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు చెత్త కుప్పలతో అస్తవ్యస్తంగా మారింది. ఈ పరిస్థితిపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" (%జుూణజ%) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ప్రభుత్వం, పౌరులతో కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని పలు కీలక డిమాండ్లు విడుదల చేశారు.

### చెత్త రోడ్లపై వేసే హక్కు ఎవరిచ్చారు..?

"అధికారులు 'స్వచ్ఛ హైదరాబాద్' గురించి మాట్లాడుతున్నారు, కానీ నిజానికి ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, దుర్గంధం, రోగాల విజృంభణ తప్ప మరేమీ కనిపించడం లేదు" అని ఆయన విమర్శించారు. %+ఎవీజ% ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు విఫలమవుతోందని, ఇది పర్యావరణ చట్టాల ఉల్లంఘన అని ఆయన స్పష్టం చేశారు . అందుకు పలు డిమాండ్ లు చేశారు. కఠిన చట్టాలు %ఊ% పటిష్ట అమలు చేయాలి ?. చెత్తను బహిరంగంగా పారవేసే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. జరిమానాలు మాత్రమే కాకుండా, పునరావృతంగా ఉల్లంఘించేవారికి కఠిన శిక్షలు విధించాలి. ప్రస్తుతం %+ఎవీజ% ఈ-చలాన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు బలహీనంగా ఉంది .

### పౌరుల బాధ్యత: అపార్ట్‌మెంట్లలో తప్పనిసరి చెత్త డబ్బాలు

ప్రతి కుటుంబం తమ చెత్తను ఇంట్లోనే నిల్వ చేసుకోవాలి. అన్ని అపార్ట్‌మెంట్ సముదాయాలు తమ ప్రాంగణంలో మూతగల చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలి. ఇది రోడ్లపై చెత్త వేయడాన్ని తగ్గిస్తుంది .

### ప్రభుత్వ చిత్తశుద్ధి & సామాజిక బాధ్యత.

పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలి. %+ఎవీజ% అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, సమస్యలను నేరుగా పరిష్కరించాలి . ప్రజల ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ కోసం స్థిరమైన చర్యలు తీసుకోవాలి . పర్యావరణ దినోత్సవం సందర్భంగానైనా హైదరాబాద్‌ను నిజంగా "స్వచ్ఛ నగరం"గా మార్చాలంటే, ప్రభుత్వం, పౌరులు కలిసి పనిచేయాలని రంగయ్య పిలుపునిచ్చారు. "చెత్త సమస్య పరిష్కారం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి సహకారం అవసరం" అని ఆయన పేర్కొన్నారు. కౌన్సిల్ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బిజెపి హిమాయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి

**హైదరాబాద్ ((ఆకాంక్ష న్యూస్) :** భారతీయ జనతా పార్టీ హిమాయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి నియమితులయ్యారు ఈ మేరకు బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకా దీపరెడ్డి మాదవిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మాధవి కృషి చేస్తారన్న ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి.మాధవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలుపుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన

జి.మాధవిమాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలుపుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు.



# ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రకు యోగాంధ్ర.

## ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా ముందడుగేద్దాం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- జూన్ 21 వరకు ఊరూవాడా పండగలా యోగా కార్యక్రమాలు
- 26 జిల్లాల్లోనూ 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా నిర్వహణ
- అన్ని వర్గాల ప్రజలకూ యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నాం
- కనీసం రెండు కోట్లమందికి యోగాసనాలు నేర్పడం లక్ష్యంగా కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్ల నమోదు
- విజయవాడ బీఆర్టీఎస్ యోగాంధ్ర స్ట్రీట్‌లో విజయవంతంగా పోలీస్ యోగాంధ్ర

**విజయవాడ, ఆకాంక్ష:** ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగులేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా



కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. థీమ్ యోగాంధ్రలో భాగంగా గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం విజయవంతమైందని.. ఇదే స్ఫూర్తితో యోగాంధ్ర విజయవంతానికి కృషిచేద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్రకు విశేష స్పందన: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నె తెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు.

- భూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకొని, రోజువారీ జీవితంలో యోగాతో అనుసంధానమై సుసంపన్న జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. యోగాచరణను ఏ ఒక్క రోజుకో పరిమితం చేసుకోకుండా జీవితాంతం ఓ మంచి అలవాటుగా కొనసాగించాన్నారు.
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ యోగాసనాల కార్యక్రమాలు జరుగుతున్నాయని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోనూ థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పాత్రికేయులు, యోగా శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వాహన చోదకులు తదితరులతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో యోగాలో భాగంగా గాంధీ హిల్‌పై యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగిలిన పర్యాటక ప్రాంతాల్లోనూ నిర్వహిస్తామని.. ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.
- ఎన్‌టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పోలీసు శాఖ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో దాదాపు అయిదువేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులతో నిర్వహించిన పోలీసు యోగాంధ్ర విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

### కనులవిందుగా కళాత్మక యోగా:

కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్వాసపై ఏకాగ్రత అనేది సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందంటూ యోగా, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఓం శాంతి బ్రహ్మకుమారీలు యోగా ఔత్సాహికులతో ధ్యాన సాధన చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఏపీఎస్‌పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.



# రైతు అవసరాలకు తగ్గట్లు పరిశోధనలు చేపట్టాలి

**డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు.**

- శాస్త్రవేత్తలకు సూచించిన డిల్లీ రావు
- యన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని డాక్టర్ కె ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం లో వికసిత కృషి సంకల్పఅభియాన్ పాల్గొన్న వ్యవసాయ సంచాలకులు .
- దేశములో మొట్ట మొదట సారిగా శాస్తవేత్తలతో ఖరీఫ్ సన్నద్ధత,అవగాహన పై గ్రామస్థాయిలో రైతుల పంట పొలాల్లో పరిశీలన....
- కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న అవగాహన కార్యక్రమం .

**విజయవాడ, ఆకాంక్ష:** వ్యవసాయ శాస్త్ర వేత్తలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతు అవసరాలను కేంద్రీకృతం చేసుకుని ,వాటికి తగ్గట్టు పరిశోధనలను చేబట్టాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు శాస్త్రవేత్తలను కోరారు .యన్ టి ఆర్ జిల్లాలలోని గరికపాడు కె వి కె నందు గురువారం జరిగిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఈ రోజు 29 నుండి వచ్చే నెల జూన్ 12 వరకు వ్యవసాయం మరియు అనుబంధ రంగములైన పశుసంవర్ధక ,మత్స్య ,పౌల్ట్రీ రైతులకు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు ,కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థలలోని శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలోనీ రైతుల పొలాల వద్దకు అందుబాటులో ఉండి ,తగు సాంకేతిక సూచనలను అందిస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రైతులు పూర్తి స్థాయిలో పాల్గొని వారి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్ష మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ప్రోద్బలంతో రైతులు వారి పంట ఉత్పత్తులను పెంచే దిశగా ఈ పథకం రూపొందించడం జరిగిందని తెలిపారు.శాస్త్రవేత్తలు సాగు రైతులకు వారి పరిశోధనస్థానాలలోని నూతన సాంకేతిక ఆవిష్కరణలను పంట పొలాలవరకు ( పరిశోధన ల నుండి పంట పొలాల వరకు ) ఈ కార్యక్రమము ద్వారా తీసుకెళ్లాలని కోరారు .రైతులు ఆర్థికంగా బలోపేతానికి అయ్యే ప్రక్రియ కు అదనంగా జ్ఞానసముపార్జన చేయడం ద్వారా సంపూర్ణ సంపన్న రైతులుగా ఎదగ వచ్చని ,అటువంటి వారు దేశానికి గర్వకారణం అని తెలిపారు. శాస్త్రవేత్తలు ఈ వేదికల ద్వారా రైతులకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంను అవగాహన కల్పించి రైతులను సాధికారం సాధించి సంపన్నులుగా మార్చే దిశగా ఈ కార్యక్రమము ఉండాలని కోరారు. క్షేత్ర సందర్శనలో భాగముగా అనుమంచిపల్లి గ్రామంలో జరిగిన డ్రోన్ వినియోగం - సాంకేతిక పరిజ్ఞానం పై క్షేత్ర ప్రదర్శన , పరిశీలనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కె వి కె కోఆర్డినేటర్ అచ్యుత రాజు , శాస్త్ర వేత్తలు శివప్రసాద్ ,వెంకట్ రెడ్డి,రాజశేఖర్ ,లక్ష్మీకళ ,జస్వంత్ రెడ్డి ,ప్రభావతి ,యన్ టి ఆర్ జిల్లా వ్యవసాయ అధికారీ విజయకుమారి ,రైతులు ,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ తనిఖీపై అవగాహన కార్యక్రమం




**చిలకలూరిపేట, ఆకాంక్ష:** వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని కేబీ రోడ్లో పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు ఎలా తనిఖీ చేసుకోవాలో ప్రజలకు తెలియజేసి నాయకులు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువు గురించి నాణ్యత మరియు ధరలను ప్రశ్నించే హక్కు వినియోగదాలకు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పెట్రోలు బొంకులలో పెట్రోల్ కొనుగోలు చేసి పోయించుకునేటప్పుడు మీటర్ రీడింగ్ చూసుకోవటం, పెట్రోల్ నాణ్యతను పరీక్షించుకోవడం, పెట్రోలు కొలత తనిఖీ చేసుకోవటం, మరియు పెట్రోల్ బంక్ లో ఉండే ఇతర వసతులను తెలుసుకొని ఉపయోగించుకోవటం.. ఏదైనా నష్టపోయామని తెలుసుకుంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు , సభ్యులు నందిపాటి రవి, ఏం పుష్పవల్లి , తూబాటి సుభాని తదితరులు పాల్గొన్నారు

# " మీర్జా నూర్ ఆలీ " ధన్యులు.... జిల్లాపరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ



**ఘంటసాల, ఆకాంక్ష** ఇరాక్ దేశం లోని 'కర్ బలా' మైదానములో జరిగిన చారిత్రక సంఘటన లో త్యాగమూర్తులును స్మరిస్తూ 22 రోజుల పాటు కుటుంబ సమేతంగా విదేశాలలో పర్యటించిన " మీర్జా నూర్ ఆలీ " ధన్యులు అని జిల్లాపరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ అన్నారు.షియా ముస్లిమ్స్ పవిత్ర యాత్ర 22 రోజులు పర్యటించి ఇరాక్ లో వున్న 72 మంది త్యాగ మూర్తుల గుమ్మటం ( సమాధి ) లను దర్శించిన అనుభవాల – మూడు దశాబ్దాలుగా ఘంటసాలలో తాపీ మేస్త్రిగా వున్న , మీర్జా నూర్ అలీ (అలీనిఖీ పాలెం) తెలియచేసారు.మొహమ్మద్ ప్రవక్త ( స .అ . వా . వ ) అల్లుడు ఐన 'హ్రజత్ ఇమామ్ అలీ' ( అ . స ) మరియు వారి మనుమడు అయిన 'హ్రజత్ ఇమామ్ హుస్సేన్' (అ . స) ఆయనకు చెందిన 72 మంది అనుచరులు ఇరాక్ దేశములోని 'కర్ బలా' మైదానములో ఇస్లాం కోసం ప్రాణత్యాగం చేసారు . వయస్సుతో సంబంధం లేకుండా హ్రజత్ ఇమామ్ హుస్సేన్ ( అ . స ) కుమారుడైన హ్రజత్ అలీ ఆసగర్ ఆరునెలల పసికందు సైతం ఇస్లాం కోసం ప్రాణత్యాగం చేయడం జరిగింది .కర్ బలా మైదానములో యుద్ధం రాజ్యం కోసమో , రాజ్యాధికారం కోసమో జరిగింది కాదు. న్యాయం కోసం , ధర్మం కోసం , మరీ ముఖ్యముగా మానవత్వం కోసం , సర్వ మానవ సమానత్వం కోసం జరిగిందనీ అన్నారు.

# తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలి

- ప్రభుత్వ బడులు నిలబడాలి... చదువుల్లో అంతరాలు పోవాలి...
- విద్య.. వైద్యం ప్రభుత్వ బాధ్యత.....
- పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- తెలంగాణ పౌరస్పందన వేదిక ప్రచార జాతకు కోదాడలో ఘన స్వాగతం




**ఆకాంక్ష :** తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తాజా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కోదాడకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వం సమూలమైన మార్పులతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయి అన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలంటే చదువుల్లో అంతరాలు పోవాలని ఉన్నోడి పిల్లలైనా లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదవాలన్నారు. అంతరాలు లేని చదువుకై అందరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ద్వారా ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు ఇందులో భాగంగా నేడు నల్గొండ నుండి బయలుదేరిన యాత్ర నకిరేకల్, సూర్యాపేట కోదాడ డివిజన్లకు చేరిందన్నారు ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర సుధారాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు , ఎన్ నాగేశ్వరరావు, పాండురంగ చారి, జిల్లా టీఎస్ యుటిఎఫ్ డివిజన్ బాధ్యులు ఆంజనేయులు బాబు వెంకటేశ్వర్ రెడ్డి బచ్చయ్య మోతిలాల్ ఖాజామీయా మైసయ్య సైదిరెడ్డి ,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు......

# అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తో బండి రామకృష్ణ భేటీ



**అవనిగడ్డ, ఆకాంక్ష:** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ. అనంతరం ఇరువురు నాయకులు రాష్ట్ర రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించారు మచిలీపట్నంలో జరుగు బీచ్ ఫెస్టివల్ లో రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు ప్రమోషన్ లో భాగంగా నిర్మాత, డైరెక్టర్, హీరోయిన్ తో పాటు చిత్ర బృందం రాకను బీచ్ ఫెస్టివల్ లో జరుగు ఏర్పాట్లను బండి రామకృష్ణ బుద్ధ ప్రసాద్ కు వివరించారు.అనంతరం బండి రామకృష్ణ ను శాలువాతో సత్కరించి రైతులకు సేవ చేసే అవకాశం కూటమి ప్రభుత్వంలో రామకృష్ణకు రావడం పట్ల బుద్ధ ప్రసాద్ అభినందనలు తెలిపారు.తన సహకారం ఎప్పుడూ ఉంటుందని రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని బుద్ధ ప్రసాద్ తెలిపారని బండి రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ తనయుడు యువ నాయకులు మండలి వెంకట్రామ్ అవనిగడ్డ నాయకులు మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, నీటి సంఘ అధ్యక్షులు శాయన శివయ్య,కోటి, మైఖేల్, కోన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి హర్షిని పోషణ సంరక్షణకు బాధ్యత వహించాలని దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కోరిన డిఆర్ఓ.



**మచిలీపట్నం,ఆకాంక్ష:** గురువారం కలెక్టరేట్ లోని వారి చాంబర్ నందు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన రాంబాబు సవిత దంపతులకు హర్షినిని జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు అప్పగించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధికృత సంస్థ- కారా అనుమతి లభించడంతో నేడు ఆ చిన్నారిని దత్తత ఇవ్వటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి,డిసిపియు,శిశుగృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత



**అవనిగడ్డ,ఆకాంక్ష:** కూటమి ప్రభుత్వం నిరుపేదలకు అవసరమైన వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 75మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.36,02,122లు సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో పది విడతల్లో 334 మంది లబ్ధిదారులకు రూ.రెండు కోట్ల 25 లక్షల 37వేల 424లు సీఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినట్లు వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పేదలు చేసుకున్న దరఖాస్తులపై స్పందించి సాధ్యమైనంత వేగంగా ప్రభుత్వ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు



**చిలకలూరిపేట, ఆకాంక్ష:** పట్టణంలోని రైతు బజార్ వెనుక కాంప్లెక్స్ నందు రాధా రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి కన్వీనర్ అచ్చు కోలా మురళీకృష్ణ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి బర్తడే కేక్ కట్ చేసి విషెస్ తెలిపిన కూటమి నాయకులు మరియు మిత్రమండలి సభ్యులు. ఈ సందర్భంగా అచ్చు కోల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రత్తిపాటి పుల్లారావు అంటేనే అభివృద్ధి అని చిలకలూరిపేట నియోజకవర్గం ప్రత్తిపాటి అడ్డా అని అభివర్ణించారు. పసుమర్తి ఓగేరుపై బ్రిడ్జి కట్టడం కానీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి చేయడంలోనూ షాపింగ్ కాంప్లెక్స్ కట్టి ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఘనత ప్రతిపాటికి దక్కిందన్నారు. అంతేకాకుండా రైతు బజార్, గురుకుల పాఠశాల, పట్టణ, గ్రామాలలో నీటి వసతి కల్పించడంలోనూ కొత్త రోడ్లు నిర్మించడంలోనూ పుల్లారావుకే సాధ్యమైందన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం నాయకులు మల్లెల శివ నాగేశ్వరావు, కాపు నాయకులు న్యాయవాది తోట శ్రీనివాసరావు, తోట సతీష్ ,జిల్లా టిడిపి సెక్రటరీ అందెల శౌరి, అంకిరెడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన ఏలూరు రేంజ్ ఐజిపి జి వి జి అశోక్ కుమార్





**మచిలీపట్నం, ఆకాంక్ష:** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఏలూరు రేంజ్ ఐ.జి.పి జి.వి.జి. అశోక్ కుమార్, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు తో కలిసి కృష్ణాజిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు వార్షిక తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీకి విచ్చేసిన ఐజీపీ కి ఎస్పీ మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలుకగా, పోలీస్ జాగిలం పుష్పగుచ్ఛం అందజేసి గౌరవ వందనం చేసింది. కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ఉపయోగించబడుతున్న డ్రోన్ కెమెరాలను పరిశీలించి వాటి యొక్క పనితీరు, వాటిని ఏఏ కార్యక్రమాలకు వినియోగిస్తున్నది ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో %×+ూ% గారు, ఎస్పీ గారితో కలిసి మొక్కలు నాటి కార్యాలయ ఆవరణ పచ్చదనంతో నిండాలని, సిబ్బందికి, ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించాలని తెలిపారు. కార్యాలయంలో సెక్షన్ల వారీగా వారు నిర్వహిస్తున్న రికార్డులు అన్నిటిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్గా ఉంచుకోవాలని తెలిపారు. డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో,%ఱ=దీ% ,స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ విభాగం, హొంగార్డ్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విభాగాల యొక్క రికార్డులు అన్నిటినీ పరిశీలించి వాటి యొక్క పనితీరు ఏ విధంగా ఉన్నది, మెరుగుపరచుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి సూచించారు.

## మీడియాతో IGP మాట్లాడుతూ....

కృష్ణాజిల్లా పోలీస్ శాఖ యొక్క పనితీరు సంతృప్తికరంగా ఉందని, దానికి కృషి చేస్తున్న %ూ్రా% ని,ప్రతి ఒక్క పోలీస్ అధికారులను, సిబ్బందిని ఐజి ప్రత్యేకంగా అభినందించారు. ఈ రోజు నిర్వహించిన పోలీస్ కార్యాలయ విభాగాలు, ఇతర విభాగాల తనిఖీల్లో రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తూ వారి యొక్క పని పెండింగ్ లేకుండా చేస్తున్నారు. నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలు విశిష్ట కృషి చేస్తున్నాయి. వాటి వినియోగం పెరిగిన నాటినుండి ఓపెన్ డ్రింకింగ్, ఆకతాయి వేధింపులు తగ్గడమే కాక శాంతిభద్రతలను అదుపులో ఉంచగలుగుతున్నాము. డ్రోన్ కెమెరా విశిష్టంగా వినియోగిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి అభినందనలు.జిల్లావ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెంచి, స్థానికుల సహకారంతో నాలుగు వేలకు పైగా సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది. దీని ద్వారా కేసులో దర్యాప్తు మరింత వేగవంతం అవుతుంది. రహదారి ప్రమాదాలను నివారించేందుకు వీలుగా ఎక్కడికక్కడ హెచ్చరిక బోర్డులను, బారిగెడ్స్, రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములను ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి ప్రమాదాల నివారణకు విశిష్ట కృషి చేస్తున్నాం.పెరుగుతున్న ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు వీలుగా ముందస్తు చర్యలు చేపడుతూ, అధికంగా ట్రాఫిక్ ఏ ప్రదేశంలో ఉంటున్నది, దానికి గల కారణాలు పరిశోధించి, వాటిని రెగ్యులేట్ చేయడానికి చేపట్టవలసిన చర్యలను గురించి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మత్తు పదార్థాలు గంజాయి వినియోగాన్ని నివారించేందుకు వీలుగా ప్రతి ప్రదేశంలో నిఘాను ఏర్పాటు చేసి గంజాయి విక్రేతల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, గంజాయి వినియోగాన్ని కూకటివేళ్లతో పెకలించేలా చర్యలు చేపడుతున్నాం. మత కల్లోలాలు రెచ్చగొట్టేలా, మతసామరస్యానికి భంగం వాటిల్లేలా వ్యవహరించే వారిని కట్టడి చేసేందుకు స్పెషల్ బ్రాంచ్ విభాగం ద్వారా ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి మతపరమైన గొడవలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం.ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ తరపున అహర్నిశలు కృషి చేస్తున్నాం ఏదైనా సమస్య వస్తే క్షణం మాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ వారికి సమాచారం అందజేసి తక్షణ రక్షణ పొందవచ్చు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరిచ్చేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నాము.పోలీస్ కార్యాలయావరణలో గల హొంగార్డ్ యూనిట్ ఆఫీస్, ఇండోర్ షటిల్ కోర్ట్, బ్యాట్మెంటన్ కోర్టు లను పరిశీలించి, వాటి నిర్వహణను చూసి ఎస్పీ ని, పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.



# చిలకలూరిపేట అభివృద్ధికి శాశ్వత చిరునామ ప్రత్తిపాటి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట, ఆకాంక్ష:** నియోజకవర్గ అభివృద్ధికి శాశ్వత చిరునామగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నిలిచారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు గురువారం ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీరాయుష ఇవ్వాలని. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నది చరిత్ర చెబుతున్న నిజమని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం పాటుపడుతున్న వ్యక్తి మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని బాలాజి చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరి కొన్ని రోజుల్లో ఏడాది పూర్తి అవుతున్న తరుణంలో అతి ఈ స్వల్ప సమయంలోనే చిలకలూరిపేట



నియోజకవర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు తనదైన ముద్ర వేసుకున్నారని వెల్లడించారు. గతంలో తన హయాంలో కొనసాగి మధ్యలో వైసీపీ హయాంలో నిలిచిన అభివృద్ధిని పట్టాలు ఎక్కించటానికి సిద్ధమయ్యారన్నారు. ఎన్నుకున్న ప్రజలకు మంచి చేయలన్న చిత్తశుద్ధి ఉన్నపుడు, లక్ష్యశుద్ధి ఉన్నపుడు, సంకల్పశుద్ధి ఉన్నపుడు అభివృద్ధి పరుగులు పెడుతుందో అన్న విషయానికి ప్రత్తిపాటి నిదర్శనంగా నిలుస్తరన్నారు. అధికారంలోకి ప్రత్తిపాటి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం చూపారని వివరించారు. గత ఐదేళ్ల పాలన కాలంలో ఏ ఒక్క చిన్న సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతమయ్యారని గుర్తు చేశారు. వీధి దీపాలు, కాల్వల్లో పూడిక, ఆక్రమణలు, తాగునీటి సమస్య ఇలా ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టారని. తమ ఖర్మ ఇంతే అని ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న కొంతమంది మాత్రం ప్రజా సమస్యలు గాలికి వదిలి దీపం ఉండగానే చక్కబెట్టుకోవాలన్న కాంక్షతో ధనార్జనకు పాల్పడ్డారని, పొలాలు ఆక్రమించారని, రైతుల పేరుతో డబ్బులు కొల్లగొట్టారని, మట్టిని అమ్ముకున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ పేరుతో నిబంధనలను కాలరాసి పంట పొలాలను, పంట కాల్వలను ద్వంసం చేసి, పేదల భూములను కొల్లగొట్టి, గ్రానెట్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. చివరాఖరుకు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని, ప్రజలను గాలికి వదలి గుంటూరుకు మకాం మారిస్తే, ఓటేసిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి తగిన బుద్ధి చెప్పారని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చిలకలూరిపేట నియోజకవర్గం రాష్ట్రంలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.

# జన హృదయాల విజేతకు వాడ వాడల జన్మదిన వేడుకలు.

**చిలకలూరిపేట, ఆకాంక్ష:** నియోజవర్గ అభివృద్ధి ప్రదాత అజాత శత్రువు అందరివాడు అభివృద్ధికి చిరునామా జన హృదయాల విజేత మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవన్నీ పురస్కరించుకొని వాడా వాడల జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి,పట్టణంలోని భాస్కర్ ఫ్యాన్సీ వద్ద ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో 100 కేజీల లడ్డు జున్ను కేకును కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బిస్కెట్లు ,పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు ఆర్య వైశ్య ప్రముఖులు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నది ఎంత సత్యమో మన నాయకుడు పత్తిపాటి 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర చూసిన వారికి అవగతం అవుతుందని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మన మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నని కొనియాడారు.నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి పేద ప్రజలకు ఏదో చేయాలనే తపన తాపత్రయం కాంక్షించే మన అందరివాడు మన ప్రత్తిపాటి కి సర్వమత దేవుళ్ళ ఆశీస్సులు ప్రజల దివెనలతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ముక్తకంఠంతో ప్రతిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్,మండల తెలుగుదేశం పార్టీ



అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్,ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా. టిడిపి నాయకులు దగ్గు ముల్లి సాంబశివరావు. కక్కెర నాగేశ్వరావు. షేక్ అజహారుద్దీన్. అబ్దుల్ మజీద్. ఆరే మల్లి. రాము. జి సి యూత్ కరీముల్లా. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జాకిర్. మజహరుద్దీన్ . మహమ్మద్ రఫీ. కేబీ రోడ్డు మస్తాన్ వలి. సయ్యద్ రఫీ. ఎలగాల ఏసుబాబు. తన్నీరు పుల్లారావు. మునిసిపల్ కౌన్సిలర్లు. బేరింగ్ మౌలాలి. సాయి తిరుమల. కూనాల ప్రమీల. కొత్త కుమారి. రాయని హరిత.కంచర్ల కరుణ జంగా సుజాత. ఆర్యవైశ్య సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంగినపూడి బీచ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

## బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం, ఆకాంక్ష:** ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మంగినపూడి బీచ్ వద్ద జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు.తొలుత ఆయన యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ కార్యక్రమం విజయవంతవానికి తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొంటున్న నేపథ్యంలో అందుకోసం వేదిక, తివాచి, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, డ్రోన్లు, పిఎ సిస్టం, మంచినీరు, స్నాక్స్, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని ఆ రోజున ఉదయం 6 గంటలకే బీచ్ కు చేరుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ యోగ విశిష్టతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం పేరిట నెల రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. యోగాను ప్రజలు దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, తద్వారా వచ్చే ఎన్నో రోగాలను ముందుగానే నివారించడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో యోగాను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లేందుకు బీచ్ వద్ద వెయ్యి మందితో యోగాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయన మంగినపూడి బీచ్ వద్ద జూన్ మొదటి వారంలో జరుగునున్న మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్ కబడి, కయాకింగ్ పోటీల నిర్వహణ, వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, వేదికలు, విద్యుత్ దీపాల అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు, వంద అడుగుల జాతీయ జెండా ఏర్పాటు, పారిశుధ్యం నిర్వహణ తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, బందరు డి.ఎస్.పి చప్పిడి రాజా, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ శర్మిష్ఠ, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, తాసిల్దార్లు మధుసూదన్ రావు, నాగభూషణం తదితర అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు .

# జిల్లాలో యోగా కార్యక్రమాలు ఊపందుకున్నాయి



**మచిలీపట్నం, ఆకాంక్ష:** జిల్లాలో ఇప్పటికే ఈనెల 21వ తేదీన యోగా ప్రారంభ కార్యక్రమం, మాస్టర్ ట్రైనర్ల ఎంపిక, వారికి శిక్షణ తరగతులు, జిల్లా వ్యాప్తంగా యోగా అవగాహన ర్యాలీలుదజరిగాయి.జిల్లాలో యోగాలో పాల్గొను వ్యక్తుల పేర్ల నమోదు కార్యక్రమం, గ్రామస్థాయిలోని ట్రైనర్లకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లచే యోగాలో శిక్షణ తరగతులు, యోగ పై వివిధ రకాల అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతోంది.జిల్లాలో ఇప్పటివరకు అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు 17,38,915 మంది పేర్లు నమోదు లక్ష్యం కాగా ఇప్పటివరకు గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 6,16,701 మంది సర్వే పూర్తి చేయడం జరిగింది. వారిలో 2,53,829 మంది యోగ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. ఈ సర్వే, పేర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాల పరిధిలో మున్సిపల్ కమిషనర్లు యోగా కార్యక్రమాలు సజావుగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు.ఈనెల 27వ తేదీ నుండి మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు గ్రామస్థాయి ట్రైనర్లకు శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది. ఈనెల 31వ తేదీ వరకు వారికి శిక్షణ కార్యక్రమం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 70 మంది మాస్టర్ ట్రైనర్లు పేర్లు నమోదు చేసుకొని శిక్షణ ఇవ్వడం జరిగింది. వారందరికీ మండలాలు కేటాయిస్తూ మ్యాపింగ్ పూర్తయింది. గ్రామస్థాయిలో ట్రైనర్ల ఎంపిక లక్ష్యం 4,572 మందికి గాను 5,054 మంది ఇప్పటికే ఎంపికయ్యారు.వారిలో 1335 మందిని గ్రామాలకు మ్యాపింగ్ పూర్తయింది. మిగిలిన వారిని కూడా త్వరలో మ్యాపింగ్ పూర్తి చేయనున్నారు. జిల్లాలో ఈనెల 26 వ తేదీ నుండి అందరికీ యోగా పై గ్రామస్థాయిలో జూనియర్, యువత, సీనియర్ విభాగాలలో పలు అంశాల్లో యోగా పోటీలు నిర్వహించడం జరుగుతున్నది.ఆ ప్రకారం బుధవారం, గురువారం ఆ విభాగాల్లో యోగా బృందం, యోగ పాట, చిత్రలేఖనం, నాటకం, రోల్ ప్లే వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. శుక్రవారం జూనియర్ యువత సీనియర్లకు విభాగాలలో యోగా క్విజ్ గోడపత్రాలను, నినాదాలు, వ్యాసరచన, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ అంశాలలో పోటీలు ఉదయం 7-30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. బుధవారం వరకు 1,550 పోటీలు నిర్వహించగా 5,531 మంది పాల్గొన్నారు. అందులో 4,032 మంది విజేతలుగా నిలిచారు.ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో జరగనున్న యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించి బీచ్ లో ఎక్కడ కూడా చెత్తాచెదారాలు లేకుండా గురువారం మునిసిపల్ కార్మికులు పరిశుభ్రం చేశారు.

# కాన్సర్ పరీక్షల కోసం త్వరలో చినగొల్లపాలెం గ్రామంలో ఆధునిక మొబైల్ ల్యాబ్ సేవలు ప్రారంభం:ఎం పి బాలశౌరి




**మచిలీపట్నం, ఆకాంక్ష:** గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళల్లో వివిధ కాన్సర్ లు పెరుగుతున్న దృష్ట్యా ముందు జాగ్రత్త గా వారి వద్దకే వెళ్లి స్క్రీనింగ్ చేసేందుకు అవసరమైన ఒక అధునాతన మొబైల్ ల్యాబ్ ను మచిలీపట్టణం ప్రాంతంలో స్థానిక భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి సి.ఎస్.ఆర్ నిధులు మరియు %వీూాూణూ% నిధులతో ఏర్పాటు చేస్తున్నాం.క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించి వైద్యం చేయించుకుంటే 90 శాతం మరణాలను అరికట్టవచ్చని నివేదికలు తెలుపుతున్నాయి. 35 సంవత్సరాలు దాటినా ప్రతి మహిళా మూడేళ్ళకో సారైనా మామోగ్రాం పరిక్షలు చేయించుకోవాలి. సాధారణంగా ప్రతి ముగ్గురిలో ఇద్దరు వ్యాధి ముదిరిన తర్వాత మాత్రమే డాక్టర్లను సంప్రదిస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు.అవగాహనా లేకపోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల కారణంగా క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోంది. క్యాన్సర్ నివారణపై అవగాహన ఉండి ప్రారంభ దశలోనే గుర్తించ గలిగితే చాలావరకు వ్యాధిని అరికట్టి మరణాలు లేకుండా చేయొచ్చు. ఒక వ్యాధి వలన ఒక ప్రాణం పోతే ఆ కుటుంబానికి ఎంత నష్టమో మనకు తెలుసు. ఒక తల్లి చనిపోతే ఆ పిల్లలు అనాధ లవుతారు. కాబట్టి ప్రాణం చాలా ముఖ్యం. మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకుండా జాగ్రత్త వహించడం వారి కుటుంబాలకు చాలా అవసరం. అవగాహనతోనే క్యాన్సర్ ని దూరం చేయగలం. క్యాన్సర్ ఏ స్థాయిలో ఉన్నా మనోధైర్యం తో ఎదుర్కోవాలి. అలా ఎదుర్కొని క్యాన్సర్ ని జయించి సాధారణ జీవితం గడుపుతున్న వారిని సమాజంలో మనం చూస్తూనే ఉన్నాం. వారిని ఆదర్శంగా తీసుకొని క్యాన్సర్ పేషంట్లు ముందుకు పోవాలి.క్యాన్సర్ కు భయపడే రోజులు పోయాయని మనం గుర్తించాలి. క్యాన్సర్ రహిత కృష్ణా జిల్లా ను చూడటమే మన ధ్యేయంగా పనిచేయాలి.అత్యంత ఆధునిక యంత్ర పరికరాలు ఉన్న ఈ మొబైల్ ల్యాబ్ లో వివిధ పరీక్షలతో పాటు కాన్సర్ అనుమానిత లక్షణాలు కనిపిస్తే, వెంటనే పరీక్ష కోసం శరీరం నుండి నమూనాలు సేకరిస్తారు. ఈ నమూనాల ద్వారా కాన్సర్ ఉందొ లేదో తెలిసిపోతుంది కాబట్టి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్స ను సూచించడం జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాల లోని పేద మహిళలు చాల మంది తమ యొక్క అనారోగ్య సమస్యలను చెప్పుకోవ డానికి సంకోచిస్తూ ఉంటారు. వారి యొక్క ఆర్ధిక, సామజిక మరియు కుటుంబ పరిస్థితులే ఇందుకు కారణం అయి ఉంటాయి. దీనితో వ్యాధి ముదురుతున్నా పట్టించుకోరు. అదే వారు ఉండే ప్రాంతానికే ఒక మొబైల్ ల్యాబ్ వెళ్ళినట్లయితే, చాలా మంది మహిళలు ముందుకు వచ్చి పరిక్షలు చేయించుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 35 దాటిన ప్రతి మహిళా పరీక్షలు చేయించుకోవలసిన అవసరం ఉంది. కొన్ని కాన్సర్ లను ముందుగా గుర్తిస్తేనే, చికిత్స సులభం అవుతుంది. ఈ మొబైల్ ల్యాబ్ ద్వారా సోనో మామోగ్రామ్, డిజిటల్ మామోగ్రామ్, పాప్సిమీర్ తదితర పరీక్షలు నిర్వహించ వచ్చు. కేవలం పరిక్షలు నిర్వహించడమే కాకుండా, కాన్సర్ పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తారు. టెస్ట్ చేసిన తర్వాత కాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే తదుపరి చికిత్సలైన కీమో థెరపీ. రేడియేషన్ థెరపి అందించే ఏర్పాటు చేస్తారు. ఎంతో మంచి ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ క్యాన్సర్ వాన్ ను చిన గొల్లపాలెం గ్రామ మహిళలు సద్వినియోగం చేసుకొని, అవసరమైన పరిక్షలు చేయించుకొని, ఆరోగ్యంగా ఉండాలని ఎంపి బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చును:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, ఆకాంక్ష:** ఆరోగ్యమే మహాభాగ్యం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం తెల్లవారుజామునే జిల్లా కలెక్టర్ ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాల్లో యోగ గురువు చింతయ్య నేతృత్వంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామాలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉదయాన్నే యోగా చేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా మనస్సు, శరీరము ఏకమై ఆరోగ్య సమస్యలు తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్రతిరోజు తాను యోగా చేయడం వలన ఎంత ఒత్తిడి ఉన్న సాఫీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నానన్నారు. వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వీలుగా ప్రతి ఒక్కరు తమ పేర్లను యోగా యాప్ లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యంగా ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేందుకు యోగ సాధన ఎంతగానో తోడ్పడుతుందన్నారు . ఏపీ యోగ సభ వారు ఎక్కడా లేనివిధంగా మచిలీపట్నంలో ఐదు కేంద్రాల్లో చింతగుంటపాలెం, గొడుగుపేట, శంకరమఠం, గాంధీనగర్, రెడ్ క్రాస్ భవనంలో ఉచితంగా యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ ముఖ్యంగా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# నిత్యం యోగా చేసి ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పుదాము:డిఎస్డివో ఝాన్సీ లక్ష్మీ



**మచిలీపట్నం, ఆకాంక్ష:** నిత్యం యోగా చేసి ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పుదామని డిఎస్డివో ఝాన్సీ లక్ష్మీ పేర్కొన్నారు.యోగాంధ్ర 2025 లో భాగంగా ఈరోజు ఉదయం మచిలీపట్నం స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో చిన్నారులకు కృష్ణా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎపి యోగ సభ ఆధ్వర్యంలో యోగా గురువు శీలం రమేష్, కృష్ణా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.ఝాన్సీలక్ష్మీ సంయుక్తంగా చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు యోగాసనాలు, ప్రాణాయామాలలో శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ తరగతుల్లో కబడ్డీ కోచ్ కళ్యాణీ, జిమ్ ట్రైనర్ అయ్యప్ప, స్విమ్మింగ్ కోచ్ అజయ్ కూడా పాల్గొన్నారు.

# ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు

**హైదరాబాద్,మే29(ఆకాంక్ష):** కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్లో మెసేజ్లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్టలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉండాలంటే ట్వీట్లు- చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగు తున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్ఎస్ను, కేసీఆర్ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మావాళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

## “రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ.



**పెడన తహసీల్దార్ అనిల్...... పెడన,ఆకాంక్ష:** కృష్ణా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పెడన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పెడన తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెడన తహసీల్దార్ అనిల్ మాట్లాడుతూ “రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పాల్గొనాలి” అని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, గ్రామాల యువత, ఆసక్తిగల ప్రజానీకం ఈ శిబిరంలో పాల్గొనాలని కోరారు. ‘రక్తదానం మీరు చేయండి %–% మీ మిత్రులతో చేయించండి” అనే నినాదంతో నిర్వహించబోయే ఈ శిబిరం, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనవారికి ప్రాణదాయకంగా మారవచ్చని ఆయన అన్నారు.”రక్తదాత – ప్రాణదాత” అనే స్ఫూర్తిదాయక సందేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించబోయే ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని తహసీల్దార్ అనిల్ పిలుపునిచ్చారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**విజయవాడ,ఆకాంక్ష:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

## ఘనంగా జర్నలిస్ట్ పితామహుని జన్మదిన వేడుకలు




**ఆకాంక్ష సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29మే :** మెదక్ జిల్లా కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి జర్నలిస్టు అయిన రామానంద చటర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, హాజరయ్యారు. ముందుగా రామానంద చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి జర్నలిస్ట్ అయిన రామానంద చటర్జీ పేరుతో భారతదేశంలో తొలిసారిగా మెదక్ జిల్లా కౌడిపల్లి లో నాగరాజు, ఆధ్వర్యంలో ఆయన పేరుతో ప్రెస్ క్లబ్ నీ ప్రారంభించి ఆయనని స్మరించుకోవడం జర్నలిస్టులకు గర్వించదగ్గ విషయం అని అన్నారు. జర్నలిస్టులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అవినీతిని వెలికి తీసినప్పుడే జర్నలిస్టులకు విలువ అనేది దక్కుతుంది అలాగే రాజకీయ నాయకులు గాని ప్రజా ప్రతినిధులు గాని ప్రజలకు సేవ చేస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడినప్పుడే గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రెస్ క్లబ్ మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బిసి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్, కొల్చారం మండల్ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, జర్నలిస్టులు, జర్నలిస్ట్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విలువలు విశ్వసనీయతకు కేరాఫ్ గా నిలవాల్సిన రాజకీయాలను చంద్రబాబు భ్రష్టుపట్టిస్తున్నారు : వైయస్ జగన్



**ఆకాంక్ష :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులను బెదిరించి ఇప్పుడు ఆయా చోట్ల తెలుగుదేశం అధికారాన్ని లాక్కుంటోంది. ఇంత దారుణం ఎన్నడైనా చూశారా.. ఇదే చంద్రబాబు తీరు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం గెలిచాక వాటన్నింటినీ పక్కన పెట్టింది. వాటిని అమలు చేసే బాధ్యతను పూర్తిగా విస్మరించారు. చంద్రబాబు ఈ ఏడాది పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కానీ ఉన్న ఉద్యోగాల్లో 3 లక్షలకి పైగా హుష్ కాకి ప్రభుత్వ ఉద్యోగులకి మనపై విషాన్ని నింపి.. ఏవేవో ఆశలు పెట్టాడు. కానీ ఇప్పుడు ఆ ఉద్యోగులే చంద్రబాబు తీరుతో తల పట్టుకుంటున్నారు

## ముఖ్య మంత్రి రేవంతరెడ్డి నీ కలసిన బాసర రాజీవ్?గాంధీ యూనివర్సిటీ బృందం



**ఆకాంక్ష :** అల్లాదుర్గం మండల్ రిపోటర్ అనిల్ కుమార్ ఆఫ్? నాలెడ్జ్? టెక్నాలజీస్? ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్?ను మహబూబ్?నగర్?లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్?నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు, జి.మధుసూదన్ రెడ్డి గారు, వాకిటి శ్రీహరి గారు, జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు, చిట్టెం పర్ణికా రెడ్డి గారు, తూడి మేఘా రెడ్డి గారు, వీర్లపల్లి శంకర్ గారు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని కలిశారు.

# ఘనంగా బిఆర్ఎస్ యువనేత

### మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష:** శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ యూత్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య అటహాసంగా జరిగాయి. శేరిలింగంపల్లి డివిజన్‌లో రవియాదవ్ ఆఫీసు వద్దకు టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతోపాటు బీసీ సంఘాల నేతలు, యాదవ సంఘాల నేతలు, అభిమానులు, స్నేహితులు అధిక సంఖ్యలో హాజరై, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్‌లో దూసుకుపోతున్న యువనేతగా మారబోయిన రవి యాదవ్ గుర్తింపు పొందారు. ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతోపాటు కార్యకర్తలకు అండగా ఉంటంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించారు. ఎప్పుడు పిలిచినా పలికే యువనేతగా మారబోయిన రవి యాదవ్‌ని కార్యకర్తలు అభిమానిస్తారు. ఉదయం నుండి అభిమానుల కోలాహలం ప్రారంభమైంది. డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ తో భారీ క్రేన్ తో గజమాలతో సత్కరించారు. అనంతరం వేదిక వద్ద కి చేరిన రవియాదవ్ కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు అభిమానులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బోకెలతో, పూలమాలలు అందజేశారు. శాలువాలతో సత్కరించారు. కొందరు మొక్కలు, నోట్ బుక్ లు అందజేశారు. ఆయన నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అన్న సమారాధన కార్యక్రమం ను నిర్వహించారు. మారబోయిన రవియాదవ్ పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి మీసేద్ బండ్ సర్కిల్ వద్ద తలసేమియతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. మారబోయిన రవియాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించినవారిలో బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, యాదవ ప్రముఖులు సత్యనారాయణ యాదవ్, అశోక్, పార్టీ సీనియర్ నేతలు వాలా హరీష్ రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కదిలింది రోజా, బి ఎస్. ఎన్ కిరణ్ యాదవ్, శ్రీకాంత్, ఎర్రబెల్లి సతీష్ రావు, మియాపూర్ కేసీఆర్, రాష్ట్ర యువనేత రవీందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు, పలు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ, తన పుట్టిన రోజు సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



# రాష్ట్రస్థాయిలో ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి:లంకిశెట్టి బాలాజీ

**మచిలీపట్నం, ఆకాంక్ష:** ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న రాష్ట్ర ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ఫెడరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంఘం లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మరియు డిప్యూటీ సీ.ఎం కె. పవన్ కళ్యాణ్ ను కోరారు. గురువారం మచిలీపట్నం లో జరిగిన ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల మచిలీపట్నం డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం కు లంకిశెట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మారుతున్న కాలాను గుణంగా ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోలింగ్ సమయంలో కౌంటింగ్ సమయంలో ఫోటోగ్రాఫర్లకు విడియో గ్రాఫర్లకు ప్రభుత్వ పరంగా పని కేటాయించాలని బాలాజీ కోరారు. దక్షిణ భారతదేశంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మచిలీపట్నం ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పరంగా ఫోటోగ్రాఫర్లకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని అర్హులైన వృద్ధ ఫోటోగ్రాఫర్లకు పెన్షన్లు మంజూరు చేయాలని బాలాజీ కోరారు. విజయవాడ సోనీ కెమెరా డిస్ట్రిబ్యూటర్ సాయి రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల కోసం తమ సంస్థ తక్కువ ధరలకు రా మెటీరియల్ అందిస్తుందని తెలియజేశారు. మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్లు మరియు విడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలంకుర్తి శేష మాట్లాడుతూ మచిలీపట్నంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు కోసం సంఘ భవనానికి ఐదు సెంట్లు స్థలం కేటాయించాలని కోరారు. హైదరాబాద్ నుంచి వచ్చిన మెంటార్ అబ్దుల్ ఫరూక్ కెమెరా లోని మెలకువలను తెలియజేశారు. తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి లంకిశెట్టి బాలాజీ పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సమావేశానికి మచిలీపట్నం పెడన చిన్నాపురం ఇతర ప్రాంతాల నుంచి ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు హాజరయ్యారు




# రేషన్ దుకాణాల నుండి సరుకుల పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలి:జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ






**విజయవాడ, ఆకాంక్ష:** మండల లెవల్ స్టాక్ పాయింట్ నుండి (ఎంఎల్ఎస్) నుండి రేపటిలోగా నిత్యావసర సరుకుల పంపిణీ పూర్తి చేసి రేషన్ దుకాణాల నుండి సరుకుల పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునఃప్రారంభం నేపథ్యంలో గురువారం విజయవాడ రూరల్ గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సరుకుల లోడిరగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములో ఉన్న నిత్యవసర సరుకులను పరిశీలించి, ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకు సరుకుల పంపిణీ, రవాణా ఛార్జీలు, హమాలీలకు చెల్లింపులు తదితర వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, మైలవరం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు, విసన్నపేట, ఎంఎల్ఎస్ పాయింట్ల పరిధిలో 957 రేషన్ దుకాణాల ద్వారా సుమారు 8,929 టన్నుల బియ్యాన్ని, సుమారు 260 టన్నుల పంచదార కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా పారదర్శకంగా కార్డు దారులకు నిత్యావసర సరుకుల పంపిణీని పునఃప్రారంభించిందన్నారు. ఇప్పటికే రేషన్ దుకాణాల డీలర్లు, అసోసియేషన్ ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పంపిణీకి చర్యలు తీసుకునేలా ఆదేశించామన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్దులకు ఇంటి వద్ద రేషన్ సరుకులు పంపణీకి చర్యలు తీసుకున్నామన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుండి రేషన్ దుకాణాలకు సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డిఆర్వో ఎం. లక్ష్మీనరసింహం సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ క్రీడలు ప్రారంభం



**ఆకాంక్ష :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోళతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లామ్ దేవరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీను, దాత కందుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.




# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో రూ.1,65,641 నగదు

**జగిత్యాల ఆకాంక్ష:** జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. మే 20 నుండి 23 తేదీ వరకు జరిగిన ఈ కార్యక్రమాలు భక్తజన సందడితో, అనురాగభరిత ఆధ్యాత్మికతతో అలరించాయి. దీక్షాపరులు సమర్పించిన ఇరుముడులను ఆలయ అధికారులు లెక్కించగా, రూ.1,65,641 నగదు రూపంలో భక్తులు సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీకాంత్ రావు తెలిపారు. అంతేకాక, వస్తు రూపేణా భారీగా బియ్యం, ఎండు కుడుకలు, భూరు తీయని కొబ్బరులు కూడా సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ వస్తువుల వినియోగానికి సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకుడు రాజమౌళి, ఆలయ పర్యవేక్షకులు నీలా చంద్రశేఖర్, హరిహరనాథ్, సునీల్, ఆలయ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, పోలీస్ శాఖ ఏఎస్ఐ రమణారెడ్డి, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల మాల విరమణతో ఆలయం ఆంజనేయ స్వామి నామస్మరణతో మారుమోగింది.



## కొండగట్టు ఆలయ చరిత్ర - అపార భక్తి కేంద్రం

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కొండగట్టు గ్రామానికి సమీపంలో కొండల మధ్య విరాజిల్లి ఉన్నదు. ఈ ఆలయానికి 300 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ఆలయ స్థాపనకు సంబంధించిన ప్రాచీన పురాణ కథనం ప్రకారం, ఒక కోమట శివయ్య అనే రైతుకు భగవంతుడు స్వప్నంలో దర్శనమిచ్చి ఆ స్థలంలో ఆలయం నిర్మించాలని ఆజ్ఞాపించాడని చెబుతారు. ఆలయ పునర్నిర్మాణం 20వ శతాబ్దంలో నిజాం కాలంలో జరిగింది. ఈ ఆలయం విశేషంగా వారి కోరికల నెరవేరుస్తుందని నమ్మే భక్తులు హనుమాన్ దీక్షలు తీసుకుని, మాల ధరించి, ఇరుముడులతో కాలినడకన వచ్చి స్వామివారి దర్శనం పొందుతుంటారు. కొండగట్టు ఆలయం భక్తులకు శక్తి, బలాన్ని ప్రసాదించే పవిత్రస్థలంగా పేరుపొందింది. ఇది తెలంగాణలోని ప్రముఖ హనుమాన్ క్షేత్రాల్లో ఒకటి కాగా, ప్రతి ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా లక్షలాది భక్తులు తరలివస్తారు. ఆలయ పరిసర ప్రాంతాలు ప్రకృతిసౌందర్యంతో నిండినవిగా ఉండటంతో ఇది ఒక ప్రసిద్ధ పర్యాటక స్థలంగా కూడా అభివృద్ధి చెందుతోంది.

# గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు జిల్లా/చిత్తూరు,ఆకాంక్ష మే 29 :** ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పిల్డ్ విజిట్ చేసి యాక్టివ్ బెనిఫిషియారీల తో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి పై గృహ నిర్మాణ సంస్థ పి డి,ఈ ఈ లు,డి ఈ లు, ఈఎలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పిల్డ్ విజిట్ చేసి యాక్టివ్ బెనిఫిషియారీల తో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కు గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సంక్రాంగా విధులు నిర్వహించాని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కు సోకాస్ నోటీసులు ఇవ్వాలని పి డి ని ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ,ఋణాల మంజూరు పై అవగాహన కల్పించి వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంబించి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో సమన్వయం చేసుకొని గృహ నిర్మాణ సంస్థ అధికారు పనిచేయాలని ఆదేశించారు.గృహ నిర్మాణాల లబ్దిదారులకు ఇసుక కొరతలేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి అయిన గృహాలకు సంబంధించి ఎఫ్ టి ఓ జనరేట్ చేసిన బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలని పి డి ని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ సంస్థ ఇంచార్జి పి డి. గోపాల్ నాయక్, ఈ ఈ లు, డి ఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని కోరిన సేవాలాల్ సేన నేతలు



**కొత్తగూడెం ఆకాంక్ష :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సేవాలాల్ సేన బంజారా సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను బుధవారం కలసిన వారు, గిరిజనుల సమస్యలను వివరిస్తూ మంత్రి దస్తగిరికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, 1/70 చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గిరిజనులకు వర్తించాల్సిన చట్టాలను అధికారులు అమలు చేయడంలేదని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గిరిజనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజన యువతకు బ్యాంక్ సిబిల్ స్కోర్‌ను అడ్డంకిగా చూపకుండా రుణాలు మంజూరు చేయాలని నాయకులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి లావుడ్యా ప్రసాద్ నాయక్, జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీశ్ నాయక్‌లు పాల్గొన్నారు.





# రోస్టర్ పాయింట్ల తనిఖీ చేసిన ఎస్టీ కమిటీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య

**కొత్తగూడెం ఆకాంక్ష:** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్లను ఎస్టీ కమిటీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య గురువారం పర్యవేక్షించారు. కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు జీఎం (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావుతో కలిసి ఆయన రోస్టర్ రూల్ ప్రకారం పదోన్నతులు జరుగుతున్నాయా లేదో అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా డీజీఎం (పర్సనల్) బి. శివకేశవరావు వారికి పూర్తి వివరాలను అందించారు. అందుబాటులో ఉన్న రోస్టర్ రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం వి. కృష్ణయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బి. నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. పంతుల, డీడీజీఎం (ఐఈడి) ఎన్. మోహన్, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంఘమిత్ర, ఏరియా లైజన్ ఆఫీసర్ బి. రామదాసు, ఏరియా ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, ఏరియా సెక్రటరీ వి. హీరాలాల్, పర్సనల్ విభాగ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ డి. కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జైహింద్ సభకు తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ దళం..



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిది** ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీనిఎండగట్టడం,భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం,సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ జై హింద్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు..జైహింద్ యాత్ర మరియు సభ కార్యక్రమానికి టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిల శ్రీధర్ బాబు , మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్

# వేములవాడకు మాజీ ఎన్నికల కమిషనర్ పార్థసారధి.



**వేములవాడ ఆకాంక్ష :** రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ పార్థసారధి బుధవారం శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేములవాడలోని ప్రముఖ దేవస్థానానికి ఆయన కుటుంబసభ్యులతో కలిసి విచ్చేయగా, ఆలయ అర్చకులు మరియు అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పార్థసారధి దంపతులు మొదటగా పార్వతీ దేవిని, అనంతరం శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ తహశీల్దార్ విజయప్రకాశ్ రావు, ఆలయ ప్రోటోకాల్ ఏఈవో అశోక్ కుమార్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నూగూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల రద్దీ మధ్య వీరి దర్శనంతో ఆలయవాతావరణం భక్తిమయంగా మారింది.

# సామాజిక నమ్మకానికి మార్గదర్శిగా కలెక్టర్ కుటుంబం.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ భార్యకు సురక్షితంగా ప్రసవం...



**పాల్వంచ ఆకాంక్ష:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఒక ఉదాహరణగా నిలిచారు. తన గర్భవతైన భార్య శ్రద్ధను ఎటువంటి ప్రత్యేక చికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకో, నగరాలకో తరలించకుండా %-% స్థానికంగా ఉండే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని వైద్య పరీక్షలు చేయించడమే కాకుండా, అక్కడే ప్రసవానికి కూడా తీసుకురావడం ద్వారా ఆయన సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. బుధవారం ఉదయం, వైద్యుల పర్యవేక్షణలో శ్రద్ధ మగబిడ్డకు జన్మనిచ్చారు. సిజేరియన్ విధానంలో జరిగిన ఈ ప్రసవానికి జిల్లా వైద్య సమన్వయాధికారి డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, సర్జన్ డాక్టర్ సోమరాజు దొర, అనస్తీసియా డాక్టర్ ప్రసాద్, గైనకాలజిస్టులు డాక్టర్ సరళ, డాక్టర్ అనూష, నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది కలెక్టర్‌ను అభినందిస్తూ స్వీట్లు తినిపించారు. ప్రభుత్వ వైద్యంలో ప్రజల విశ్వాసాన్ని పెంచాలన్న సంకల్పంతో కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం ఇతరులకు ప్రేరణనిచ్చేలా ఉంది. ప్రభుత్వ రంగ వైద్యంలో నాణ్యత, సేవాభావం ఉన్నదన్న విషయాన్ని ఆయన చర్య స్పష్టంగా తెలియజేస్తోంది

# ఎస్ఆర్ఎస్పి కాలువలను శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలి



**పెద్దపలి ఆకాంక్ష:** వానాకాలం పంటలకు సాగునీరు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా ఎస్ఆర్ఎస్పి కాలువలను శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న ఎస్ఆర్ఎస్పి కాలువల శుభ్రపరిచే పనులను ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, "కాలువల్లో ఉన్న పూడికను తొలగించి, చెత్తాచెదారం, ముళ్ల పొదలను పూర్తిగా తొలగించాలి. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సాగునీటి సరఫరాకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన, ఉపాధి కూలీలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవరనేని నిశాంత్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.